


# బర్సాత్ కి రాత్

కె. మీరాబాయి

అంతవరకు చిన్న తుంపరగా పడుతున్న జల్లు పెద్దదై ఒక్కసారిగా వుధృతంగా వాన కురవసాగింది. వేగంగా నడుస్తున్న నీరజ చీరకుచ్చిళ్ళు తడిసి అడ్డుపడ్డంతో తూలి పడబోయి తమాయించుకుంది. చీర పూర్తిగా తడిసిపోయింది. తలంతా తడిసి జుట్టు నీళ్ళు కారుతూంది. పల్చని చీరేమో ఒంటికతుక్కుపోయి అడుగు వేయడమే కష్టంగా అనిపిస్తుంది. ఇక లాభంలేదనుకున్న నీరజ త్వరగా నాలుగు అడుగులు వేసి దగ్గరలోవున్న ఇంటి మెట్లెక్కి వరండాలో నిలబడింది.

"ఇప్పుడు కురవకపోతే కొంప మునిగిపోతుందేమో .... పాడువాన! ఇవ్వాళనగా ఆఫీసులో వర్కెక్కువ వుండడం ...అందుకు తగ్గట్టు ఒక్క బస్సూ ఆగకండా నిండా జనంతో పరిగెత్తి పోవడమూ జరగాలా?" చీరకొంగు పిండుకుని ఆ తడికొంగుతోనే మొహం అద్దుకుంటూ మనసులోనే విసుక్కుంది నీరజ. వుండి వుండి ఒక్కసారి గాలితెర వీస్తుంటే వణుకొస్తుందా అమ్మాయికి. ఇంకా వర్షం తుంపరమీద పడుతుండడంతో కిటికీ దగ్గరకు జరిగి నిలబడింది. కిటికీగుండా వస్తున్న వెలుగు ఆమెమీద పడింది వచ్చి.

"ఎవరది?" లోపల్నించి ఒక స్వరాతకంఠం ప్రశ్నించింది.

నీరజ సమాధానం చెప్పలేదు. వాన తొందరగా తగ్గితే బావుండు వెళ్ళిపోవచ్చుననుకుంటూ ఓరగా కిటికీవైపు చూసింది. ఇంతలో తలుపులు తెరుచుకున్నాయి. వరండాలైటు వెలిగింది.

"ఎవరక్కడని అడుగుతుంటే పలకరేం!" అంటూ బయటకువచ్చాడో యువకుడు. క్షణకాలం కళ్ళెత్తి అతనివైపు చూసింది నీరజ. పొడుగ్గా, బలంగా, చక్కని కనుముక్కు తీరుతో పైజమా లాల్చీలతో హుందాగా వున్నాడతను. ఒత్తైన నొక్కులజుత్తు కొద్దిగా నుదురుమీద పడుతూంది. అంతదాకా చదువుతున్నాడేమో పుస్తకంతో సహితం వచ్చాడు బయటకు.

అంతలో తనువున్న తీరు గుర్తుకు రాగానే కుచించుకుపోయింది నీరజ. తడిసి ఒంటికి అతుక్కుపోయిన చీర ఆమె ఒంపుసొంపులను దాచలేకపోతూంది. ఆ అపరిచిత యువకుడిముందు ఆ స్థితిలో నిలబడిన నీరజ కనులు సిగ్గుతో వాలిపోయాయి.

"వాన....ఎక్కువగా వుంటే...." అస్పష్టంగా అంటూ ఆగిపోయింది.

"ఫరవాలేదు .... అక్కడే నిలబడిపోయారేం లోపలకు రండి .... వర్షం తగ్గాక వెళ్ళవచ్చు ...." ఆమె అవస్థ గ్రహించినట్టు ఆమెనుండి చూపులు తిప్పుకుని మర్యాదగా లోనికి ఆహ్వానించాడతను.

రెండడుగులు లోపలికి వేస్తూ "మంగమ్మా....తువ్వాలుతే...." అంటూ పెద్దగా పిలిచాడు.

ఆపేరు విన్నతర్వాత ధైర్యంగా తలెత్తి లోపలికి దృష్టి సారించింది నీరజ.

"అరె! ఇంకా అలా నిలబడే వున్నారే మరేం ఫరవాలేదు లోపలికి రండి!" ఇంకా నీరజ నిలుచున్న చోటునుండి కదలక పోవడంతో హెచ్చరించాడతను. ఇంతలో చేతిలో టర్కీటవలు తీసుకొని

ఓ యాభై సంవత్సరాల స్త్రీ లోపల్నించి వచ్చింది. 'ఎందుకుబాబూ తువ్వాలు అడిగారు?" అంటూ.

"అదిగో ఆమె తడిసిపోయారు చూడు .... లోపలికి తీసుకువెళ్ళు .... అలాగే కాస్త కాఫీకూడా కలుపు...." అంటూ నీరజకేసి తిరిగినవ్వి "మీరు బాగా తడిసిపోయారు .... కానీ మా యింట్లో మీకు యివ్వగల దుస్తులులేవు. ఏమనుకోకుండా కాసేపటిదాకా వీటితో కాలక్షేపం చేయండి...." అంటూ బీరువా తెరిచి ఇస్త్రీ పైజమా, షర్ట్ తీసి యిచ్చాడు.

నీరజ వాటిని అందుకోకుండానే రెండడుగులు లోపలికివేసింది. వెనకనున్న మంగమ్మ అవి తీసుకుని "పదండమ్మా .... త్వరగా ఆ చీరమార్చండి జలుబు చేస్తుంది" అంటూ ఆమెను లోపలి గదిలోనికి నడిపించింది.

ఇష్టం లేకపోయినా ఇక చేసేదిలేక పైజమా షర్టు తొడుక్కుని, మంగమ్మ చీర ఆరేస్తుంటే చూస్తూ తల తుడుచుకుంటూ నిలబడింది నీరజ.

"అయ్యో! అలా కూర్చోండమ్మా" అంటూ కుర్చీతెచ్చివేసింది మంగమ్మ.

"మీ అయ్యగారి భార్యా....పిల్లలూ వూరికివెళ్ళారా?" సంశయిస్తూ ప్రశ్నించింది నీరజ.

మంగమ్మ నవ్వింది "పెళ్ళే కాలేదమ్మా అయ్యకు లంకంతఇంటికీ ఆయనొక్కడే....ఎంత ఆస్తివున్నా యింట్లో దీపంపెట్టే తల్లి వుంటేనే కదమ్మా కళ? ఇంకా కల్యాణ ఘడియ ఎన్నటికో ఆయనకు?" అంటూనే అంతలో గుర్తొచ్చి "మీరు కూర్చోండమ్మా నేను కాఫీపెట్టి తెస్తాను...." అంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది మంగమ్మ.

నీరజకు ఒక్కత్తే ఆ గదిలో కూర్చోవాలనిపించలేదు. తనూ మంగమ్మ వెంటే వచ్చి వంటింట్లో ఆమె కాఫీ చేస్తుంటే డైనింగు టేబులు ముందు కుర్చీలో కూలబడింది.

"అయ్యగారు మీకు తెలుసామ్మా?" మంగమ్మ కుతూహలంగా చూస్తూ అడిగింది.

నీరజనవ్వి తల అడ్డంగాతిప్పింది. వాన ముంచేస్తుంటే నడవలేక వరండాలో నిలబడ్డాను. పాపం ఆయన లోపలకు పిలిచారు. అంతే కాస్త తగ్గగానే త్వరగా ఇంటికి పోవాలి .... ఇంట్లో కంగారు పడుతుంటారు" అంది.

"మంగమ్మా ఆవిడకు కాస్త కాఫీ అయినా యిచ్చావా లేదా?" అంటూ లోపకిలి వచ్చాడతను. చటుక్కున లేచి నిలబడింది నీరజ. కళ్ళు చుట్టూ అలముకుపోయిన కాటుకతో అసలే విశాలమైన కనులు మరింత విశాలంగా కనబడుతుండగా, అప్పుడప్పుడే కాస్త ఆరుతున్న తడిజుట్టు పాయలు రెండుభుజాల మీదుగా ముందుపడి బొట్టులేని పచ్చని ముఖంమీద అల్లరిగా ఎగురుతున్న ముంగురులతో, పైజామా షర్ట్‌లో నిలబడిన నీరజ అందం అతని మనసును క్షణకాలం వూపేసింది. పదే పదే చూడాలనిపిస్తున్న ఆ కళ్ళవంక చూడకండా


Phone : 5928 Grams ; ANENCOYL

**The Anbhra Engineering Co (P) LTD**

24-8-5, P. V. Raju Street RAMANAGAR

***VIJAYAWADA-3***

Distributors :

**Indian Oil Corporation LTD Petrolium Products**

Stockists :

**"RAMCO" Asbestos Cament Products**

**&**

**Transport Contractors**

వుండడానికి ప్రయత్నిస్తూనే కూర్చోండి। నేనేం మీ బాస్‌నుకాను రాగానే నిలబడానికి" అన్నాడు చిన్నగానవ్వుతూ.

మంగమ్మ ట్రేలో కాఫీ తీసుకువచ్చి టేబులుమీద పెట్టింది. "నేనిక్కడ కూర్చుంటే మీ కభ్యంతరం లేదుకద ?" అంటూ ఆమె ఎదురువైపు కుర్చీలో కూర్చుని తనోకప్పు తీసుకుని ఆమెకో కప్పు అందించాడు.

మౌనంగా సిప్ చేయసాగింది నీరజ. అసలు అందమంతా ఆడవాళ్ళ సొత్తనీ మగవాళ్ళలో అందమైనవాళ్ళు వుండనే వుండరని గాఢంగా విశ్వసించే నీరజ అభిప్రాయం ఈ సుందర యువకుడి దర్శనంతో చెదిరిపోయింది. సూటిగా చూసే అతని కన్నులలో ఏదో వింత కాంతి ఎదుటివాళ్ళను ఆకర్షిస్తుంది.

"నాపేరు శేఖర్। పని చేసినామానినా లాయరేనని బోర్డే మో తగిలించుకున్నాను. ఇక మా యిల్లు గురించీ మంగమ్మగురించి ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లే దనుకుంటా ! మీ కభ్యంతరం లేకపోతే మీ పేరేమిటో తెలుసుకోవచ్చునా?" తనను తాను పరిచయం చేసుకుని ప్రశ్నించాడు శేఖర్.

ఏం మాట్లాడినా హాస్యంగా మాట్లాడం అతని అలవాటేమో అనిపించింది నీరజకు. వస్తున్ననవ్వు దాచుకుంటూ .... "నాపేరు నీరజ....వానలో తడవలేక మీయింటికొచ్చాను. మరి కాసేపట్లో మా యింట్లో వుంటాను" అంది.

అతను హాయిగా నవ్వేశాడు. "పోన్లెండి .... ఈ వంకన పరిచయం చేసుకోవాలనుకున్నానని జిడ్డులా మిమ్మల్నిపట్టుకుంటానని భయపడకండి। పేరైనా చెప్పారు .... థాంక్స్ !" అన్నాడు అక్కడినుండి లేస్తూ.

కాసేపటి తర్వాత చీర కట్టుకుని,జడ అల్లుకుని బయటకువచ్చింది నీరజ. వాన తగ్గుముఖం పట్టినా ఇంకా సన్నగా జల్లు పడుతూనేవుంది బయట. వాచీ చూసుకుంటూ.

"ఇక నేను, వెడతానండీ....మీ సహాయానికి కృతజ్ఞురాలిని...." తల దించుకుని మెల్లిగా అంది నీరజ.

అతను చదువుతున్న పుస్తకం మూసేసి ఆశ్చర్యంగా చూసాడు "ఇంకా వాన పూర్తిగా తగ్గలేదే !" అన్నాడు.

"ఫరవాలేదండీ। ఇప్పటికే ఆలస్యమయింది. అమ్మ నాకోసం కంగారు పడుతుంటుంది." నీరజ ముందుకు నడుస్తూ అంది.

"అయితే ఒక్కనిముషం ఆగండి వస్తా" అంటూ అతను వానలోతడుస్తూ బయటకువెళ్ళాడు. ఎందుకు వెళ్ళాడో అర్థంకాక ఆశ్చర్యంగా చుట్టూ చూస్తూ నిలబడింది నీరజ.ఖరీదైన సోఫాసెట్టూ, రేడియో, కిటికీలకు గుమ్మాలకు రెపరెపలాడుతున్న కర్టెన్స్ అతని ఐశ్వర్యాన్ని చాటుతున్నాయి. అతను వదిలి వెళ్ళిన పుస్తకంతీసి చూసింది. హార్డీ నవల 'టెస్' తనలాగే ఇతనికీ హార్డీ

## సెంటుతెచ్చే ప్రమాదం

ఒకనాటి ఉదయం మా ఆయన బస్సెక్కి ఆఫీసుకు వెడుతూంటే ప్రక్కసీటులో ఓ యువతి కూర్చుంది. ఆమె రాసుకున్న సెంటు ఘుమ ఘుమలు విరజిమ్ముతోంది. "అమ్మా ! మీరు రాసుకొన్న సెంటు పేరేమిటో చెపుతారా మా ఆవిడకు కొంటాను అన్నారాయన. ఆమె కోపంగా చూస్తూ- లేచి తరవాతి స్టాప్‌లో దిగడానికి ముందు "నేనే మీ స్థానంలో వుంటే దాన్ని కొనను. మీరు ఆ సెంటు కొంటే ఆమెను మగవాళ్లందరూ పలకరిస్తూనే వుంటారు" అంది.

—ఎం. ఎల్.

అంటే యిష్టమేమో అని నవ్వుకుంది నీరజ.

వీధిలో హారన్ మోగడంతో వులికిపడి చూసింది. పెద్ద నల్ల కారులోనుండి దిగి వచ్చాడు అతను. "రండి.... ఇంకా వాన తగ్గకముందే వెళ్ళాలని పట్టుబడుతున్నారు. మీ యింటిదగ్గర దింపుతాను" అంటూనే బయటకునడిచాడు.

"మీ కెందుకండీ శ్రమ .... నేను వెళ్ళగలను...." అంటున్న నీరజమాటలు అతని చెవినిసోకినట్టు లేదు.

"మంగమ్మా నేను వెళ్తున్నాను !" అంటూ తనూ అతడి ననుసరించింది. బాక్‌డోర్ తెరవడానికి అవస్థపడుతుంటే అతను నవ్వేసి ఫ్రంట్‌డోర్ తెరిచి "ఇలా కూర్చోండి.... నేనేం పెద్దపులిని కాను" అన్నాడు నీరజ యిబ్బందిగా


రేడియో & ట్రాన్సిష్టర్ కోర్సు

4 మాసములలో రేడియోలు, ట్రాన్సిస్టర్లు తయారుచేయుట, రిపేరు చేయుటలో పూర్తి శిక్షణ యివ్వబడును.

వివరములకు 20 పైసల కవరు పంపవలెను.

బ్రిటిష్ రేడియో ఇండస్ట్రీస్,
దుర్గాఅగ్రహారం, ఏలూరురోడ్, విజయవాడ -2.

అతని పక్కన కూర్చుంది.

"ఎంతదాకా చదివారు?" తిన్నగా రోడ్డువైపు చూస్తూనే ప్రశ్నించాడతను.

"బి. ఎ. పాసయ్యాను. మూడేళ్ళ నుండి క్లర్క్‌గా పనిచేస్తున్నాను" నీరజ నెమ్మదిగా అంది.

"చెల్లెళ్ళు తమ్ముళ్ళు వున్నారా?" ఏమూలో జాలి ధ్వనించిందతని గొంతులో.

"లేదు! అమ్మా నేనూ ఇద్దరమే!" అంటూనే.

"అరే! ఇలా తిప్పండి యిదే మా యిల్లు" అంటూ అరిచినంత పని చేసింది నీరజ. ముందుకు పోబోతున్న వారల్లా సడన్‌గా తిప్పాడు శేఖర్. అంతే అటునుంచి వేగంగా వస్తున్న లారీలైటు కళ్ళలో గుచ్చుకొనేంతవరకే తెలుసు నీరజకు!

* * *

బరువుగా కళ్ళు తెరిచింది నీరజ. ఆత్రంగా వంగి మొహంలోకి చూస్తుంది తల్లి "అమ్మా!" చేత్తో నుదురు తడుముకుంటూ ఆశ్చర్యంగా పిలిచింది నీరజ" నాకేమయింది?"

"ఏమీ లేదమ్మా. లేవకు" వారించబోయింది సుందరమ్మ.

నీరజకు మసక మసగ్గా కలలో జరిగినట్టు ఒక్కో విషయం గుర్తుకువస్తుంది "ఆయన.... శేఖర్ ఏమయ్యారు?" లేచి కూర్చోవడానికి ప్రయత్నిస్తూ ఆత్రంగా అడిగింది.

"ఇక్కడే వున్నారమ్మా .... ఇంకా స్పృహరాలేదు, ఆయనకు గాయాలు బాగా తగిలాయి. మీరు అదృష్టం కొద్దీ తప్పించుకున్నారు!" అటుగా వచ్చిన నర్స్ చెప్పింది.

"భగవాన్! ఏమిటీ అన్యాయం. ఏదో సహాయం చేయబోతే నావలన అతనికి ప్రమాదం రావాలా?" నీరజ మనసు కలుక్కుమంది.

తల్లి వారిస్తున్నా వినకుండా లేచి అతని మంచం దగ్గరకు వచ్చింది. మొహమంతా కనబడకుండా కట్లు కట్టేసారు. స్పృహలేకుండా పడివున్న అతనిని చూడగానే కళ్ళల్లో నీరు తిరిగింది నీరజకు.

"డాక్టర్! ఆయనకు ఏ ప్రమాదం లేదుకదా?" గద్గద కంఠంతో ప్రశ్నిస్తున్న కూతురివైపు ఆశ్చర్యంగా చూస్తూంది సుందరమ్మ.

"ఇప్పుడే ఏదీ చెప్పలేనమ్మా, కళ్ళకు బాగా దెబ్బతగిలింది!" అన్నాడు డాక్టర్.

"అంటే....అంటే...." భయంతో కళ్ళు పెద్దవిచేసి చూసింది నీరజ.

ఆమె బేలచూపులు చూసి ఏమనుకున్నాడో ఏమో "అన్నిటికీ ఆ దేవుడే వున్నాడు. ఇప్పటినుండి భయపడకమ్మాయ్!" అంటూ వెళ్ళిపోయాడాయన.

"అతనికళ్ళు పోతాయా?.... వింత కాంతితో వెలిగే ఆ కళ్ళు. గుండెలోతుల్లోకి చూస్తున్నట్టు చూసే ఆకళ్ళు ఇక చూడలేవా?.... తనమూలాన శాశ్వతంగా అంధుడై పోతాడా అతను?" అనే వూహ హృదయానికి కలిచివేస్తుండగా 'అమ్మా!' అంటూ తల్లి భుజంమీద వాలి నిస్సహాయంగా విలపించింది నీరజ.

* * *

శేఖర్‌కు స్పృహవచ్చిందిగానీ కళ్ళ కట్లుమాత్రం విప్పలేదు ఇంకా.

"శేఖర్‌గారూ! యిదంతా నావలన వచ్చింది. నేను మీయింటికి రాకుండా వుండివుంటే యిలా అయివుండేదికాదు. నన్ను క్షమించరూ?" గద్గద కంఠంతో వేడుకొంది నీరజ అతని తలవైపుగా నిలబడి.

"ఎవరది? నీరజా?" అతనుచేయి జాచాడు. తడపటాయిస్తూ చెయ్యి అందించింది నీరజ. ఆమెచేతిని మృదువుగా నొక్కుతూ "మీ కేమీ కాలేదుకదా నీరజా? కులాసాగా వున్నారా? పెద్దగా ఇంట్లో దిగబెడతానని బయలుదేరాను మీకేమయినా అయితే మీ అమ్మగారికి ఏం సమాధానం చెప్పగలిగేవాడిని? నాదేముంది ఒంటరిపక్షిని వున్నాపోయినా నాకోసం ఏడ్చే వాళ్ళెవరూలేరు!" అన్నాడు శేఖర్.

చప్పున అతని నోరు మూసింది నీరజ. "ఛ అలా అనకండి! మీకేమయినా అయితే బ్రతికినంతకాలం నా మనసుకు శాంతివుండదు. పాపిష్టిదాన్ని. కంగారుపెట్టి మీకు కష్టం తెచ్చిపెట్టాను! నీరజ గొంతు జీరబోయింది.

"నీరజా!" బాధగా పిలిచాడు శేఖర్" ఏడుస్తున్నారా? ప్లీజ్! వద్దు! నాకోసం మీరేం బాధపడకండి!" అనేసి పేలవంగా నవ్వుతూ ఇంతకాలం నాకోసం బాధపడే వాళ్ళులేరని వాపోయాను. గానీ ఇప్పుడు మీరిలా నా గురించి కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంటే నిజంగా నాకెంత కష్టంగా వుందో మీకు తెలియదు. ఏడవకండి నీరజా నాకేమీ కాలేదు. మంగమ్మకు కబురుపెట్టి మీరువెళ్ళి విశ్రాంతి తీసుకోండి...." అంటూ మొహం పక్కకు తిప్పుకుని పడుకున్నాడు.

అభిమానంకోసం తపించిపోయే ఆ

## జీతం

జీతాల గుమాస్తా : (కార్మికునితో) అబ్బాయి సంక్షేమ నిధి పి. ఎఫ్. ఇన్సూరెన్సు వెల్ఫేర్ ఫండ్‌లకునీ జీతం మినహాయించుకోగా నువ్వే యింకా ఆరురూపాయలివ్వ తేలావు.

కార్మికుడు : సెలవిప్పించండి. ఈ మినహాయింపుల ఉద్యోగం చేయ్యలేను.

యువకుడి ఆవేదన చూస్తుంటే నీరజ హృదయం జాలితో కరిగిపోయింది. అతనిజుట్టు నిమిరి ఓదార్చాలనిపించింది. మౌనంగా కాసేపు కూర్చుని తర్వాత లేచివెళ్ళి పాలుతీసుకువచ్చింది గ్లాసుతో.

"శేఖర్‌గారూ! కొద్దిగా ఈ పాలు తాగరా?" గ్లాసును అతని పెదవుల కానిస్తూ నెమ్మదిగా పిలిచింది.

"మీరింకా వెళ్ళలేదా నీరజా? మీ కెందుకీ శ్రమ?" శేఖర్ ఆశ్చర్యంగా అడిగాడు.

"మీకు పూర్తిగా నయమయ్యేదాక నేనెక్కడికీ పోను. ఇది నాకు శ్రమా? మీరీస్థితికి రావడానికి కారణం నేను కాదూ? మీ బదులు ఈ దెబ్బలన్నీ నాకు తగిలివున్నా నాకింత బాధగావుండేదికాదు...." వుద్వేగంతో చెప్పుకుపోతూంది నీరజ.

"నీరజా ఏమిటామాటలు? సహించలేనట్టుగా అన్నాడు శేఖర్.

నీరజ మాట్లాడలేదు. పాలుత్రాగడం పూర్తిచేసిన తర్వాత చిన్నగా నవ్వుతూ అన్నాడు శేఖర్ "నాకీ దెబ్బలు తగలకపోతే మీచేత ఈ సేవలు పొందే అదృష్టం కలిగేదంటావా నీరజా?"

"...................."

"వెళ్ళిపోయావా నీరజా!" చేతో పక్కన వెదుకుతూ పిలిచాడు. అతని చేతికి నీరజ వెచ్చనిచేయి తగిలింది. అప్రయత్నంగానే ఆ చేతిని మృదువుగా నొక్కుతూ" రేపు కళ్ళు కట్లు విప్పుతారు కదూ నీరజా నాకు? మీరు వస్తారా ఆ సమయానికి? మళ్ళీ మొన్నటిలా మిమ్మల్ని చూడగలనంటారా?" ఏదో ఆత్మీయురాలి నడిగినట్లు అడుగుతున్న శేఖర్‌ను చూస్తుంటే నీరజ గుండె బరువెక్కుతూంది. ఆమె కళ్ళనుండి రెండు వెచ్చని కన్నీటిబొట్లు రాలిపడ్డాయి అతని చేతిమీద.

"తప్పకుండా వస్తాను శేఖర్! అసలు మీరు కళ్ళుతెరిచి చూసేదాకా మీదగ్గరే వుంటాను!" నెమ్మదిగా అంది.

# కటకటాల వెనుక!

నియమాలను తలదన్నిన వాంఛలు
కంటిచుట్టూ కోరికల వలయం
ముఖాలపై ఆడుతున్న లొట్టపిట్టలు ఏనుగులు
తాచులు–కుక్కలు–కోతులు!

త్రాణాల కిటికీ చువ్వల వెనుక
సంకోచ వ్యాకోచాలు చెందే
బాంధవ్యాలు–స్నేహాలు
కలలో చేయలేని నేరాల విజృంభణ
కుటుంబ నియంత్రణపై పాకుతున్న సంతతి
మందుసీసాలమధ్య
ప్రాణంపోసుకుంటున్న జీవులు–డాక్టర్లు

డజన్‌లకొద్దీ సైజువారి
పిల్లల జనన – మరణాలు
బ్రతుకు చీకటి వీధుల్లో
తప్పిపోయిన దీనరోదన
రోదనలో విశ్వరహస్యం నిస్సారమై
నిలుచుంది కమ్మెచ్చుల క్రౌర్యంలో.

—నిఖిలేశ్వర్.

తన దగ్గరగా కూర్చుని ఆదరణంతా నిండిన గొంతుతో ఆమె ఆ విధంగా మాట్లాడుతుంటే ఎన్నాళ్ళనుండో తనకు కావాలని వెదుకుతున్న దేదో పొందగలిగినట్టనిపిస్తూంది శేఖర్‌కు. చటుక్కున ఆమెచేతిని తీసి గుండెకాన్చుకుంటూ.

"అయితే నాకు కొంతకాలందాకా కళ్ళు కనబడకుండా వుంటేనే బాగుంటుంది నీరజా .... ఈ చేయి యిలా నాదగ్గరేవుంటే. ......... "అంటూ సగంలో తప్పుచేసిన వాడిలా ఆగిపోయి హఠాత్తుగా ఆమెచేతిని వదిలేసాడు.

ఆ మాటల ప్రభావమేమో గానీ అంతదాకా నిర్వికారంగా కూర్చున్న నీరజ చటుక్కున చేతిని వెనక్కి తీసుకుంది. అతనిస్పర్శ ఆమెలో వింత సంచలనాన్ని కలిగించింది. కొంతసేపటిదాకా తదేకంగా అతనినే చూస్తూ కూర్చుండిపోయింది నీరజ "ఏమిటీ బంధం? నిన్నటివరకు యితనెవరో కూడా తెలియదు తనకు. కానీ ఈరోజు అతని బాధను సహించలేకపోతూంది. అతని తలను ఒళ్ళోకి తీసుకొని లాలించాలని .... ఎవరూలేరని వాపోయే

అతన్ని పసివాడులా బుజ్జగించి మీకు నేనున్నానని చెప్పాలని అనిపిస్తూంది.... ఏమిటీ పిచ్చి? అతనెక్కడ తానెక్కడ నాగలోకానికి నక్కకూ ఎంత తేడాయో తమిద్దరి మధ్యా అంత అంతరముంది. భగవంతుడి దయవలన అతని కళ్ళకేమీ కాకుండావుంటే చాలు....రెండురోజుల్లో అతన్ని ఇంటికి పంపిస్తారు. తన మానాన తను పోతుంది.... ఎప్పటిలాగే ఆఫీసూ. ఇల్లూ అమ్మా...."

"నీరజ! ఏమిటి ఆలోచిస్తున్నారు? అనుచితంగా మాట్లాడినట్టున్నాను. క్షమించండి," రెండునిముషాల ముందు ఆత్మీయులతో మాట్లాడినట్లు మాట్లాడిన శేఖర్ యిప్పుడు అపరిచితురాలిని మన్నించినట్టే మన్నించిమాట్లాడుతుంటే నీరజ హృదయంలో ముల్లుగుచ్చుకున్న ట్లనిపించింది.

"నన్ను 'అండీ గిండీ' అని మన్నించనవసరంలేదు. మీకన్న చిన్నదాన్ని ఏకవచనంలో పిలవవచ్చును. మిగతా వాటికి సమాధానం తర్వాత చెప్తానుగానీ ప్రస్తుతంకాస్త నిద్రపొండిఅలసిపోయారు దుప్పటిని గుండెలదాకా కప్పి వెళ్ళబోతూ చప్పున అతని నుదుటిమీద పడుతున్న జుత్తును వెనక్కితోసి వెళ్ళిపోయింది నీరజ. అతని మంచం మీద వ్యాపించిన ఆశ్చర్యరేఖలను గమనించకుండానే.

* * *

శేఖర్ కళ్ళకున్న కట్లువిప్పారు. అతను కనురెప్పలు కదిలిస్తుండగనే ఆత్రంగా ముందుకు వంగి కంపిత కంఠంతో అడిగింది నీరజ. శేఖర్! మీకు కనబడుతున్నానా? చెప్పండి శేఖర్ మీ కళ్ళ కేమీ కాలేదు కదూ? మీ కళ్ళు మామూలుగా వున్నాయని చెప్పండి శేఖర్!"

శేఖర్ కళ్ళువిప్పి చూసాడు...." నీరజా ఎక్కడున్నావు? నిస్సహాయంగా గాలిలోకి చేయిచాచి వెదుకుతూ పిలిచాడు.



"సరిగ్గా చూడండి శేఖర్ మీకెవరూ కనబడ్డంలేదూ?" డాక్టర్ అడిగాడు.

"వుహూ! అంతా చీకటిగావుంది....' జాలిగా అన్నాడు. డాక్టరు చిన్నగా నిట్టూర్చి పక్కకు తప్పుకున్నాడు.

శేఖర్ గారూ! నావలన మీకెంత అన్యాయం జరిగిపోయింది? పెటకొంగు నోటిలో కుక్కుకుని ఏడవసాగింది నీరజ.

"నీరజా" చెయ్యిజాపి ఆమెచేతిని అందుకున్నాడు శేఖర్" ఏడుస్తున్నావా? మొన్న చెప్పలేదు నువ్వేడిస్తే నాకు కష్టంగా వుంటుందని? ఇందులో నీ తప్పేముంది నా దురదృష్టం...ఎవరూ లేనివాడికి కళ్ళుకూడా దేనికనుకున్నాడు కాబోలు దేవుడు. నువు బాధపడకు నీరజా!" ఓదార్పుగా ఆమెచేతిని నిమురుతూ అన్నాడు.

నీరజ అతని ప్రక్కకు కూలబడింది "నిజంగా చెప్పండి మీకు నామీదకోపం గాలేదూ? మీకళ్ళు పోగొట్టిన నాకళ్ళు పొడిచేయాలనిపించడం లేదూ? నన్ను తిట్టండి.... దూషించండి. శపించండి కాని ఇంత మంచితనం మాత్రం చూపించకండి!'' చేతుల్లో మొహం దాచుకుని విలపిస్తూ ఆవేశంగా అంది.

చటుక్కున నీరజ చేతిని వదిలేసి బాధగా ముఖం పక్కకు తిప్పుకున్నాడు శేఖర్ "ఏంమాటలు నీరజా అవి? నీ మీద నాకు కోపమా? అని కళ్ళుంటే

నాకెంత యిష్టమో నీకు తెలియదు.... నువ్వు గనుక [illegible] యావు మరొకరైతేనా? నాకు కళ్ళు పోయిన బాధకన్నా నీ అభిమానం పొందగలిగానన్న ఆనందం ఎక్కువగా వుంది అన్నాడు. మృదుస్వరాన తన కోసం విలపిస్తున్న ఆ యువతి సాన్నిధ్యంలో ఎప్పుడూ అనుభవంలోనికిరాని శాంతి అతని హృదయంలో అలముకుంది. ఎప్పుడు దేని కోసమో తపించే అతనిఆరాటం సమసిపోయి ఇన్నాళ్ళుగా కావల్సినదేమిటో దొరికినట్టుగా మనసు తృప్తితో నిండిపోయిందతనికి.

హాస్పిటల్‌నుండి డిస్చార్జ్ చేసిన రోజున తన ఇంటికి పట్టుబట్టిన శేఖర్‌ను తన ఆప్యాయాను రాగాలతో కట్టివేసి తన యింటికి పిల్చుకుని వెళ్ళగలిగింది సుందరమ్మ తల్లికన్న అధికంగా కనిపెట్టి చూసుకుంటున్న ఆమె ఆదరణకు శేఖర్ కనులు చెమ్మగిల్లేయి. "అమ్మా! మిమ్మల్ని చూడలేకపోయినా మా అమ్మే వచ్చినట్టుందిమీ మాటలు వింటుంటే" అన్నాడు.

మాటలతో కడుపు నింపడమే తప్ప నీ లోటును పూడ్చలేముగదా బాబూ!" అభిమానంగా తల నిమిరిందామె.

* * *

పొద్దున్నే బ్రెష్‌లో పేస్ట్‌వేసి ఇవ్వడంతో మొదలుపెట్టి సాయంత్రం షికారుకు తీసుకు వెళ్ళేదాక అన్నీ తనే స్వయంగా చేస్తూంది నీరజ.

"నీ ఋణం ఎలా తీర్చుకునేది నీరజా? ఎన్నాళ్ళు నీ కీ చాకిరీ? ..." ఒకరోజు రాత్రి దగ్గరకూర్చుని పుస్తకం చదివి వినిపిస్తూన్న నీరజతో అన్నాడు శేఖర్.

"నా జీవితమంతా ధారపోసినా మీ కళ్ళను మీ కివ్వలేనుగా! ఇది చాకిరీ కాదు....అభిమానంతో చేస్తున్న సేవ!" నీరజ పుస్తకంమూసేసి అన్నది.

"ఆ అభిమానం చిరకాలం అలాగే నామీద నిలచిపోతే నేను జీవితంలో యింకేమీ కోరను నీరూ!" చప్పున ఆమె చేతిని అందుకుని హృదయానికి హత్తుకొంటూ అన్నాడు శేఖర్.

ఆ క్షణం అలాగే నిలచిపోతే బావుండునని పించింది నీరజకు. 'నిజంగా తన కోరిక తీరబోతూందా? మనసంతా తానే అయి ఆక్రమించిన శేఖర్ తనవాడయితే కావల్సిందేముంది?' నీరజ మృదువుగా చెయ్యి విడిపించుకుంది.

"కానీ....కానీ .... నీవు దగ్గరుంటే నాకు కళ్ళు లేకపోయినా చింతలేదు కానీ....నీ నిండుజీవితాన్ని ఈ అంధుని కోసం త్యాగం చేయమనలేను .... వద్దు నీరూ వద్దు...." శేఖర్ బాధగాఅన్నాడు.

"పదే పదే మీ లోపాన్ని గుర్తుకు తెచ్చుకుని నన్నెందుకిలా బాధపెడతారు? త్యాగమా? నా ప్రాణాన్ని ధారపోసినా మీకు కలిగించిన లోటును తీర్చగలిగితే...."

రుద్ధ కంఠంలో ఇక మాటలు పెగలక ఆగిపోయింది నీరజ.

క్షణంలో శేఖర్ ముఖభావాలు మారిపోయాయి.

'తనవలన కళ్ళు పోయాయన్న జాలి తప్ప మరేమీ లేదా నీరజాకు? తనమీద ప్రేమతోకాదా ఆమె తనకు చేరువయింది?....' బాధగా నుదురు చిట్లిస్తూ పక్కకు తిరిగి కళ్ళుమూసుకుంటూ.

"చాలా రాత్రయింది నీరజా! నువ్వెళ్ళి పడుకో!" అన్నాడు ముభావంగా.

అంతలో అతనెందుకలా అయిపోయాడో తెలియక మౌనంగా లేచి తల్లి దగ్గరకువచ్చి పడుకుంది నీరజ.

* * *

"ఇక నేను మా యింటికి వెడతానమ్మా .... యిప్పటికే చాల రోజులయింది... ఎన్నాళ్ళని మీ యింట్లో వుండిపోతాం?" మార్నాడే సుందరమ్మతో అన్నాడు శేఖర్.

నీరజకు అతని ప్రవర్తనేం? అర్థం కావడంలేదు. నిన్న ఒకలామాట్లాడి అంతలో ఈ రోజు యిలా బయలుదేర డానికి కారణమేమిటో ఎంతమాత్రమూ

## స్త్రీల ఉడుపులు

ఒక స్త్రీల దుస్తులషాపులో మేనేజరుగా గనులకార్మికుడు ఒకడు పనిచెయ్యడం చూశాను. అక్కడకువచ్చిన స్త్రీలతో మీ మెజర్‌మెంటు ఛెస్టు 36–నెక్ 14–షోల్డర్ 12. మీకు బైనిస్‌కట్ బ్లౌస్ బాగుంటుంది. రంగు పసుపుపచ్చనిది, బటన్స్ ఎర్రది అని ఏకధాటిగా మాట్లాడేస్తున్నాడు.

"అబ్బాయి! ని ముఖంచూస్తే కార్మికుడనిపిస్తోంది. నీకు ఈ చోళీలు–వాటి కొలతలు అన్ని ఎలా తెలుసు?" అన్నాను.

అతడు ; నేను నా స్నేహితుడు ఓ గని త్రవ్వుతూ మంచులో చిక్కుబడిపోయి– చివరకు ఒక పాత గెస్టుహౌస్‌లో తలదాచుకున్నాం. అక్కడ ఓ పాత కుట్టు ఎంబ్రాయిడరీ పుస్తకం, ఓ ఆర్మీ మాన్యూల్ దొరికాయి. నేను కుట్టు ఎంబ్రాయిడరీ పుస్తకం పూర్తిగా బట్టీపట్టాను. వాడు మాన్యూల్ చదివాడు స్టోర్స్ నడుపుతున్న నా మిత్రుడు నా టెక్నికల్ నాలెడ్జికి మెచ్చి నన్ను యిక్కడ మేనేజరుగా నియమించాడు.

ఖోధపడక్షేద్కా అమ్మాయికి.

"ఇక్కడ మీకంత కష్టంగావుందా ఏమో?" కాస్త నిష్ఠూరంగానే అడిగింది.

"కాదు నీరజా! అలా అనుకుంటే నేనేం చెప్పేది? మీకు బరువుగా జీవితాంతం వుండలేనుగా! మీ వలన నాకేదో ప్రమాదం జరిగిందని మీమీద గుదిబండలా కూర్చోమనా మీరనేది? అన్నం వండి పెట్టేందుకు మంగమ్మవుంది .... ఎలాగో రోజులు గడిచిపోతాయి...."

అతని మాటలు వింటుంటే నీరజ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. 'అవును .... అతనికేం తక్కువని ఈ చిన్నకొంపలో పడివుంటాడు? తను లేకపోతే అతనికేం గడవకపోదు....డబ్బు చల్లితే కావల్సినంతమంది నౌఖర్లు! అందుకేనేమో "అభిమానం వుంటే .... చాలు ...." అన్నాడు.... తనే అపార్థాలు కల్పించుకుని మురిసిపోయింది .... అనుకుంటూ గిర్రున తిరిగి లోపలికి వెళ్ళిపోయింది నీరజ.

ఆరోజే తన యింటికి వెళ్ళిపోయాడు శేఖర్. కూతురి మనసు తెలిసినా ఏమీ చేయలేక మౌనం వహించింది సుందరమ్మ.

నీరజ యాంత్రికంగా ఆఫీసుకు వెళ్ళివస్తూంది. మనసుమాత్రం ఏదో కావాలనీ మారంచేస్తుంది. అన్నాళ్ళూ శేఖర్ వుపయోగించిన గదీ, మంచమూ. అతనికి తను చదివి వినిపించిన పుస్తకాలూ చూస్తుంటే మనసునెవరో మెలిదిప్పినట్టవుతుంది నీరజకు. నీరూ అంటూ ఆప్యాయంగా తల నిమిరిన క్షణం గుర్తుకువస్తే కనులు ధారగా వర్షిస్తాయి. నిద్రపట్టక అశాంతిగా దొర్లుతూ "నన్నెందుకు అర్థం చేసుకోవు శేఖర్? యిలా దూరంచేయదలచుకొన్నవాడివి మొదటనుండి దూరంగానే వుంచక ఎందుకంత ఆదరంగా చేరదీసావు?" అనుకొంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ ఎప్పుడో నిద్రలోకి జారిపోతుంది. వారంరోజులు బరువుగా గడిచాయి. అతడిని చూడకండా వుండడం అసాధ్యమనిపించింది నీరజకు.... ఏమనుకుంటే అనుకోనీ.... అని బయలుదేరింది సాయంత్రం ఆఫీసునుండి రాగానే అతని దగ్గరకు.

నీరజ హాల్లో అడుగు పెట్టేసరికి ఎవరో పనికుఱ్ఱవాడి సాయంతో మెట్లు దిగుతున్నాడు శేఖర్. అతన్నా స్థితిలో చూస్తుంటే నీరజకు మనసు చివుక్కుమంది. మెట్లన్నీదిగాక చేతికఱ్ఱ తెస్తానంటూ లోపలికి పరిగెత్తాడు వాడు. శేఖర్ తడుముకొంటూ రెండడుగులు ముందుకువేసాడు. మోడా కాలికి తగిలి ముందుకు తూలాడు.

నీరజ ఒక్క వుదుటున పరిగెత్తివెళ్ళి పట్టుకొంది అతనిని.

"ఎవరది? నీరజా?"

ఆశ్చర్యానందాలు మిళితమైన స్వరంతో పిలిచాడు శేఖర్.

"అవును.... నీరజనే.... ఇంకా గుర్తున్నాననన్నమాట మీకు" గద్గద కంఠంతో అంటూ అతని చెయ్యిపట్టుకుని సోఫా దగ్గరికి నడిపించింది.

తన చేతికి ఆసరాగా అందించిన పల్చని ఆ చేతికి గలగలలాడుతున్న గాజులు సవరించాలనిపించి ప్రయత్నం మీద ఆకోర్కె అణచుకొన్నాడు శేఖర్.

"ఎందుకింత నిష్ఠూరం నీరజా?" ఇన్నాళ్ళబట్టీ ఏ వ్యక్తి మాట వినాలని క్షణ క్షణం ఎదురుచూసాడో ఆమె రాగానే. హృదయానికి హత్తుకోవాలని 'నువ్వు లేకండా నేను బ్రతకలేను నీరూ!' అని చెప్పాలని ఎదురుచూసాడో ఆ నీరజగొంతు వినగానే ఎందుకో అతని గొంతు అతి మామూలుగా పలికింది.

"ఆ పని కుఱ్ఱవాడు చేసేపాటి చేయలేదు కదూ నేను రజగొంతు?" నీవ...ంది.

"ఛ అవేం మాటలు నీరజా! ఆపని కుఱ్ఱవాడుచేసే పనులు చేయాల్సిన కర్మ నీకేం?"

"అది కర్మ కాదు .... నేను .... నేను...." ఏం మాట్లాడాలో తోచలేదు నీరజకు.

"నీకు కలిగించిన లోటుకు పరిహారం చేస్తానంటావ్ అంతేనా?" అదోలా నవ్వేస్తు అడిగాడు శేఖర్.

'ఎలా చెప్పాలితనికి? నీరజకు చేతకాని తనంతో ఏడుపొచ్చింది. మాట్లాడకండా కూర్చుంది.

"చెప్పవేం నీరజా? అంతేనా?" రెట్టించాడు శేఖర్. "అంతే! అంతకన్న మరేమీ లేదు!" విసురుగా అంటూ సుడిగాలిలా వెళ్ళి దూసుకుని వెళ్ళిపోయింది. నీరజ.

శేఖర్ విస్తుపోయాడు "ఎలా ఈ అమ్మాయిని అర్థంచేసుకోవటం? కేవలం తనకు జరిగిన నష్టాన్ని పూడ్చడానికి అంధత్వాన్ని అంగీకరించి స్వీకరిస్తే అది తను సహించలేడు.. తనెంత గాఢంగా ఆమెను ప్రేమిస్తున్నాడో అంతగానూ ఆమె తనను ప్రేమించిననాడు తప్ప.... తమిద్దరూ యింతే...." అను

## ప్రమాదం జాగ్రత్త!

ఒక స్త్రీ వీధిలో వెడుతూవుండగా పదేళ్ళ కుర్రవాడు సైకిల్ త్రొక్కుతూ వస్తున్నాడు. ఆ సైకిల్‌కు ఓ అట్ట వుంది దానిమీద "ప్రమాదం! జాగ్రత్త! కొత్తగా సైకిల్ నేర్చుకొంటున్నాను" అని వుంది.

కుంటూ నిట్టూర్చాడు.

* * *

కారు యింటిముందు ఆగడంతో సంభ్రమంగా బయటకువచ్చి చూసింది సుందరమ్మ. శేఖర్ దిగివస్తూంటే "బాగున్నావా బాబూ" అంటూ ఆప్యాయంగా పలకరించింది. "ఆ! మీ దయవల్ల కులాసాగా వున్నానమ్మా! నీరజ ఏదీ? పదిరోజులనుండి కనబడమేలేదు?" ఆవిడ సాయంతో లోపలికి వచ్చి కూర్చుంటూ అడిగాడు.

"మూడురోజులు నుండి ఒకటే జ్వరంగావుంది. బాబూ! మూసినకన్ను తెరవలేదు. మందులిస్తూనే వున్నాను." విచారంగా అంది సుందరమ్మ. కూతురి మనసులో బాధ ఆవిడకు అర్థంకానిదేం కాదు.

"అరె! నాకు కబురుపంపించలేదేమమ్మా? ఏదీ ఎక్కడుంది నీరజ?" కంగారుగా లేచాడు. సుందరమ్మ అతడిని నీరజ మంచం దగ్గరికి తీసుకువెళ్ళింది. నుదురుమీద చెయ్యివేసి చూసాడు శేఖర్. వేడిగా కాలిపోతూంది. ఆ స్పర్శ సోకగానే కొద్దిగా కళ్ళువిప్పింది నీరజ. "ఎవరదీ?" హీనస్వరాన ప్రశ్నించింది.

"నేను నీరూ! శేఖర్‌ని...." గుండె లోతుల్లోదాక్కున్న అభిమానం ఒక్కుమ్మడిగా బయటకు దూకగా ప్రేమగా ఆమె చెక్కిలి స్పృశిస్తూ అన్నాడు.

నీరజ మొహం చిట్లించింది "మీరా? ఎందుకువచ్చారు శేఖర్ బాబూ? బదులుకు బదులు తీర్చుకుందామనా? మీ సహాయం మాకేమీ అక్ఖర్లేదులెండి!" కఠినంగా అనడానికి ప్రయత్నించినా ఆమె స్వరంలో వేదనే ఎక్కువ ధ్వనించింది

ఆ మాటలు వింటుంటే కోపంరాలేదు సరికదా చిన్నగా నవ్వుకున్నాడు. "కోపంలోవుంటే నీకళ్ళెలా వుంటాయో చూడాలని వుంది నీరూ! అసలు నీకళ్ళను మరోసారి చూడ్డానికైనా నాకు కళ్ళువస్తే బాగుండును!"

"మళ్ళీ ఏమిటీ ఏంత మాటలు! ఎందుకిలా ఆడలాడుకుంటాడు తన మనసుతో? ఆశలు రేపడం మళ్ళీ నిరాశలో ముంచడం ఎందుకీ నాటకం?" నీరజ ఆలోచనలతో అలసిపోయింది.

నీరజ జ్వరం తగ్గేదాకా రోజూ వచ్చి చూసేవాడు శేఖరం. నాలుగు రోజుల్లో నీరజ పథ్యంతిన్నది. ఆ రోజుమధ్యాన్నం వచ్చాడు శేఖర్. అతనిరాక గమనించి కళ్ళుమూసుకుని పడుకుంది నీరజ. పిలిచినా పలుకలేదు.

"ఇవాళ నిద్రపోతే మళ్ళా జ్వరం వస్తుందని తెలియదా మొండి అమ్మాయీ?" తమాషాగా అన్న అతని మాటలకు నీరజకు వుక్రోషం వచ్చింది.

సంపాదన

భార్య: (భర్తతో) ఏమిటి ఈ బిల్లుల వరస. ఇలా చూడండి మన శక్తికిమించి మీరు సంపాదించడం సంగతి ఏమైనా ఆలోచించారా?

భర్త: లేదు.

"వస్తే నాకేకదా వచ్చేది? మీకేం కష్టం?"

అవునవును నాకేం? మరి తమరెందుకు అలా అనుకుని నా ఖర్మకు నన్ను వదిలేయలేదు?"

అది నా బాధ్యత కాబట్టి చేసాను. కావాలని 'బాధ్యత' మీద నొక్కి పలికింది నీరజ.

"నిజంగానే అంటున్నావా నీరజా? జాలిగా అడిగాడు. శేఖర్ ఖిన్న వదనంతో.

"కాకపోతే? మీకూ మాకూ ఏం బాంధవ్యమని?" శేఖర్ ముఖం మాడిపోయింది. "నిజమేలే! నేనే పొరబడ్డాను!" నెమ్మదిగా అంటూ వెళ్ళిపోయాడు.

* * *

పదిరోజులు గడిచినా శేఖర్ జాడ లేకపోవడంతో తనే బయలుదేరింది నీరజ. నిజానికి ఆమెను నిలవనీయకండా తొందరచేసిన వార్త మరొకటుంది. ప్రఖ్యాత కంటివైద్యుడు శ్రీ చంద్రమౌళిగారు ఆ వూరుకు వచ్చినట్టు పేపర్లో చూసింది నీరజ. శేఖర్‌ని ఎలాగయినా ఆయనదగ్గరకు తీసుకువెళ్ళాలన్న సంకల్పమే ఆమెను బయలుదేరేట్టు చేసింది.

నీరజ వెళ్ళేసరికి ట్రాన్సిస్టర్ ఒళ్ళో పెట్టుకునివింటూ కూర్చుని వున్నాడు శేఖర్. అడుగులచప్పుడు వింటుండగానే ఆ వచ్చేది ఎవరో తెలిసిపోయినదతనికి బాధ. సంతోషం మిశ్రితమైన భావనలు వుధృతంకాగా గుండె వేగంగా కొట్టుకోసాగింది.

మౌనంగా వచ్చి అతనిదగ్గరగా నిలబడింది నీరజ. ఆమె తన దగ్గరలో వున్నట్టు గమనించాడు శేఖర్. అయిదు నిముషాలు గడిచిపోయాయి. అలాగే చూస్తూంది నీరజ. ఎందుకోఅతనిచెంపలు లోతుకుపోయి బాగా చిక్కిపోయినట్టు కనబడుతున్నాడు. రేడియో మోగుతున్నా ఎటో చూస్తూ కూర్చున్న అతడిని చూస్తుంటే మనసంతా కెలికినట్టయిపోయింది నీరజకు. "ఎందుకంత దిగులుగా వుంటాడు?" అనుకుంటే.

"కూర్చో నీరజా! ఎంతసేపలా నిలబడతావు?" సోఫా చూపిస్తూఅన్నాడు.

"నేనొచ్చినట్టు మీకెలా తెలుసు?" ఆశ్చర్యపడింది నీరజ.

"కళ్ళు లేకపోయినా ఇంకా చెవుడు రాలేదులే నీరజా! నీ అడుగుల చప్పుడు కాగానే నువ్వొచ్చావని గ్రహించాను" పేలవంగా నవ్వేసి అన్నాడు.

నీరజ మనసులో ముల్లులా గుచ్చు

తున్నాయతడి మాటలు! "నన్నుచూస్తే చాలు ఎందుకలా మాట్లాడతారు? నేను ఏడవడం మీ కిష్టమా ఏమిటి?" రుద్ధ కంఠంతో అంది నీరజ.

"క్షమించు నీరజా! ఏదో వాగేస్తుంటాను. నిన్ను బాధపెట్టాలని అనలేదు. అయినా నామాటలే నీకంత కష్టంగా వుంటే కష్టపడి నన్ను చూడడానికి ఈ శ్రమనెందుకు తీసుకుంటావు నీరూ?"

మీకు తెలియదూ? చేసినపాపం చెప్తే పోతుందట అలా ఏదో మీకు ఋణపడ్డానని వచ్చి చూసి పోతుంటాను అంతే!" వస్తున్న దుఃఖాన్ని మ్రింగుకుంటూ పెదిమలు బిగించి అంది.

"పోనీలే ఆమాత్రం దయన్నా వుంచావు నామీద!" శేఖరుకు ఆమె బాధపడుతున్న విషయం తెలిసినా తెలియనట్టే అన్నాడు.

"మావంటి పేదవాళ్ళ దయా ధర్మాలతో మీకేం పని? డబ్బు వెదజల్లితే మాబోంట్లు ఎంత మందయినా మీ సేవకు సిద్ధపడివస్తారు. డబ్బున్న మహారాజులు!" కసిగా అంది.

అప్పటి ఆమె మొహం వూహించుకుంటుంటే శేఖర్‌కు నవ్వొస్తోంది. అతనికిప్పుడిప్పుడే అర్థమవుతూందినీరజ ఆంతర్యం ఇన్నాళ్ళు.... తను తప్పుగా అర్థం చేసుకున్నదామెను. ఆడపిల్ల ఇంకెలా మనసిప్పి చెప్తుంది? పైకి మాత్రం తొణక్కుండా.

"అయితే ఆ డబ్బు పారేస్తే నీబోట్లు లక్షలు దొరుకుతారన్నావు అయితే మరి నీసేవ అలా లభిస్తుందా నీరజా?" గంభీరంగా అడిగాడు.

నీరజముఖం కందగడ్డలా ఎర్రబడిపోయింది. ఇసురుగా అంది. మీకెంత సిరిసంపదలున్నా యిలా అవమానించడం మంచివాళ్ళ లక్షణం కాదు శేఖర్ గారూ! డబ్బుతో సేవకులను కొనగలరే గాని.

"కాని....?" కొంటెగా రెట్టించాడు శేఖర్.

"మనసును అభిమానాన్ని, కొనలేరు డబ్బునాశించేసే ఖర్మ మాకు పట్టలేదు యింతదాకా. మీ డబ్బుచూసె మీచుట్టూ తిరుగుతున్నారను కుంటున్నారేమో....

"అబ్బె! అలా ఎందుకనుకుంటాను. మీ బాధ్యత నెరవేర్చుకుందామని వస్తున్నారుగాని లేకపోతే వచ్చేవారా మీరు? శేఖర్. వ్యంగ్యంగా అన్నాడు.

నీరజ అయిదు నిముషాలు మౌనంగా కూర్చుండిపోయింది. "ఇతనితో యింకెలా మాట్లాడాలి? ఏమన్నా పెడర్థాలు తీస్తాడేం? తనకు కావల్సింది అతనికి కళ్ళురావడం! అటుతర్వాత కావాలంటే అతని కంటి కనిపించకండా వేరేవూరు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటుంది...." తనను తనే అదాపుచేట్టుకుని పైకి శాంతంగా అంది నీరజ "మీతో వాదించడానికి రాలేదు నేను. నాదో చిన్నకోరిక తీర్చగలరేమో అడగాలని వచ్చాను."

"కోరికా?" శేఖర్ ఆశ్చర్యపోయాడు "ఏమిటది?" "డాక్టర్ చంద్రమౌళిగారు ఈవూరు వచ్చారట! ఒక్కసారి ఆయన దగ్గరకు వెళ్ళండి."

"దానివలన నీకేం ప్రయోజనం నీరజా? యిదే నాకోరిక?" నీరజ పెదవి కొరుక్కుంది. ప్రయోజనం ఏమిటో చెప్పనా శేఖర్ బాబూ? మీకా కళ్ళువస్తే నేను మీకు అన్యాయం చేసానన్న వ్యథతో జీవితమంతా కుళ్ళిపోనక్కర్లేదు. ఇంతవరకు ఎందుకు మీ గురించి పట్టించుకున్నానో ఆ స్వార్థంతోనే ఈకోరికా కోరుతున్నాను!"

అప్పుడు నన్ను చూడడానికి యిలా రావు.... రావవసరం లేదుకదూ నీరజా?

"అంతేకాదు. మీకంత కష్టంగా వుంటే మీకంటి కసలు కనబడకుండా కూడా వెళ్ళిపోతాను. మీకు కళ్ళు రాగానే మీ దృష్టికి కనబడకుండా పోతాను లెండి శేఖర్! కానీ నాయీ కోరిక మన్నించండి?" తను దుఃఖిస్తున్నట్లు అతనికి తెలియకూడదని అతి ప్రయత్నంమీద ఏడుపు నాపుకుంటూ అంది నీరజ.

"నీ యిష్టం నీరజా! నువ్వెప్పుడు తీసుకువెడితే అప్పుడు వస్తాను. అయితే నాకు దృష్టి వచ్చేదాకా ఒకవేళ వస్తే మాట నువ్వు దగ్గరే వుంటావా? తర్వాత కనబడకుండా వెళ్ళిపోదువుగానిలే!" శేఖర్ అయిదునిముషాల తర్వాత [illegible]న్నాడు.

నీరజ మరేమీ పలక్కుండా లేచి వెళ్ళిపోయింది.

* * *

"నీరజా యిక్కడే వున్నావా?" చేతిని పక్కకు జాపి తడుముతూ అడిగాడు శేఖర్.

"వున్నాను శేఖరుబాబూ!" అతని చేతిలో చేయివేసింది నీరజ.

అతని కండ్లమీద బాండేజి తొలగిస్తూండగానే మెల్లిగా అతనిచేతినుండి

సోడిమి

షీలా : ఉన్నికోటు కొనితీరాలి. ఏమైనా సరే. భోజనం ఓ పూట మానేసి నిల్వ చేద్దాం...ఇస్త్రీ పెట్టె కొనండి. లాండ్రి ఖర్చు తగ్గిద్దాం. టెలివిజన్ సెట్టు కొనండి సినీమాలు నాటకాలూ మానేద్దాం... ఇలా దాచి మింక కోటు కొనిపెట్టండి.

భర్త : సరే ముందు ఇది కొనడానికి డబ్బుమాట ?

భార్య : మీరే చూడాలి. కాని కోటు కొనితీరాలి.

చెయ్యి విడిపించుకోవడానికి ప్రయత్నించింది నీరజ. కాని గట్టిగా బిగించి పట్టుకున్నాడు శేఖర్.

కళ్ళు తెరవగానే ప్రసన్నంగారు నవ్వుతూ కనిపించారు చంద్రమౌళిగారు. "డాక్టరుగారూ నాకు చూపు వచ్చేసింది।" సంతోషంగా అంటూ రెండు చేతులు ఎత్తి నమస్కారం చేశాడు శేఖర్ కృతజ్ఞతతో. అంతలో నీరజ మెల్లిగా వెళ్ళిపోతుండడం గమనించి ఒక్క వుదుటున పొడుగ్గావున్న ఆమె కొంగుపట్టుకుని ఆపాడు.

నవ్వుకుంటూ వెళ్ళిపోయారు డాక్టర్ నర్సులు అందరూ. "వదలండి శేఖర్। నా మొహం చూపించనన్నానుగా మీకు" విడిపించుకుని పోవాలని ప్రయత్నించింది నీరజ వెనక్కి తిరక్కుండానే.

శేఖర్ ఆ కొంగును చేతికి చుట్టుకొని ఒక్కలాగు లాగాడు. తూలివచ్చి అతని హృదయంమీద వాలిపోయింది నీరజ. అలా రెండుచేతులతో నీరజ మొహాన్ని పైకెత్తాడు శేఖర్. తడిసిన కనురెప్పలతో, పంటితో పెదిమల నదిమిపెట్టి దుఃఖాన్నాపుకుంటున్న నీరజను చూస్తుంటే ఏంచేయాలో తోచలేదు చటుక్కున ఆమె తలను దగ్గరకు లాక్కుని విశాలమైన ఆ కనులమీద ముద్దుపెట్టుకున్నాడు.

విస్మయానందాలతో నీరజ కళ్ళు మరింత వెడల్పయ్యాయి. "నీరూ। నిజంగానే నాకంటికి కనిపించకుండా పోదామనుకున్నావా? నన్ను చూడడానికి కాకపోతే నాకు చూపువచ్చి ప్రయోజనమేముంది నీరూ? నిజంగా చెప్తే నమ్మవేమోగాని ఆ రోజు నేను చూసిన నీ కన్నులు మరోసారి చూడాలన్న కోరిక కోసమే ఈ ఆపరేషన్‌కు వప్పుకున్నాను నాకు కన్నులు వచ్చేశాయి. గనుక నీవు చేసిన అన్యాయం లేక అపకారం ఏదో మాసిపోయిందని తప్పించుకుందామనుకున్నావా? ఈ చేతుల్లోంచి ఎక్కడికి పోగలవు నీరూ?" ప్రేమాభిమానాలు తొణికిసలాడుతున్న స్వరంతో శేఖర్ అంటుంటే మంత్రముగ్ధలావిన్న నీరజ సందేహంగా అడిగింది "మరి .... మరి మీరెందాకని...." నీరజ అడగబోయేది అర్థమయి నవ్వేసాడు శేఖర్. "పిచ్చి నీరూ। ఎంతో బాధపెట్టాను కదూ నిన్ను? కేవలం నామీద జాలితో నన్ను అంగీకరిస్తున్నావేమో అని నీకు దూరమయ్యాను నీరూ। నేను యింత గాఢంగా ప్రేమించే నీనుండి అదే విధమైన ప్రేమను తప్ప జాలిని నేను సహించలేను.... అందుకనే అలా ముభావంగా వుండిపోయాను.

"కానీ.... నేను...." నీరజ సిగ్గుపడి ఆగిపోయింది.

"మొన్న నువ్వువచ్చి ఆపరేషన్ చేయించుకొమ్మన్న రోజున నిన్ను పూరిగా అర్థంచేసుకోగలిగాను నీరూ। అందుకే నీ కోసమే ఒప్పుకున్నా।" ముందుకుపడిన ముంగురుల్ని వెనక్కినెట్టుతూ అన్నాడు శేఖర్.

నీరజ మౌనంగా అతని హృదయంలో తలదాచుకుంది. కొన్ని రోజుల తర్వాత :—

హనీమూన్ ప్రోగ్రాంలో ఆఖరి హాల్టుగా బెంగుళూరులో పెద్ద హోటల్లో దిగారు నీరజా శేఖర్‌లు. బయట కురుస్తున్న వానను చూస్తూ కిటికీదగ్గర నిలబడిన నీరజ శేఖర్ చేతులు తనను బంధించడంతో వులికిపడింది.

"ఏమటి చూస్తున్నావ్ నీరూ? ఇలా వానవస్తున్న రోజేకదూ నువ్వు మొదటిసారిగా వచ్చావు మా సారీ మనయింటికి? ఆ రోజు అనుకున్నామా నీరూ ఈరోజు వస్తుందని?" విశాలమైన నీరజ కనులలోకి చూస్తూ అడిగాడు శేఖర్.

నీరజ సిగ్గుపడి మెత్తగా నవ్వి అతని హృదయంమీద తలవాల్చి తృప్తిగా కనులు మూసుకుంది.

'పురానీ సంగీత్' కార్యక్రమములో రేడియోలో పాట వస్తూంది. "జిందగీ భర్ నహీ భూలీగె ఏ బర్సాత్ కీ రాత్........" అంటూ. ★


తెలుగులో మరింకే రచయితకన్న సమాజాన్ని ఎక్స్‌రే తీసినంత స్పష్టంగా చూడగా, ఇతివృత్త వైవిధ్యంతో చూపగల
రావి శ్రీమన్నారాయణ సరికొత్త నవలలు
ప్రతి నవలకు మరింకెవ్వరూ ఇవ్వలేని 6 రంగుల ముఖచిత్రం
ఒక్కో నవల వెల రు. 5/-
హనీమూన్
మహామేధావి
నిప్పులాంటిమనిషి
ఎందరోభక్తులు!
లేడీ టైపిస్టు
పాఠకులకు ప్రత్యేక తగ్గింపుధర!
వి.పి పోస్టేజీతో సహా ఏ నవలయినా రు. 4/- కోరుకున్న ఏ 3 నవలలయినా రు. 10/-లు మాత్రమే!
నేడే వ్రాయండి!
ప్రతాప్ పబ్లికేషన్స్
* విజయవాడ-4.